# స్పందనలో అడిగిన వెంటనే ట్రై సైకిల్ అందజేత

## జిల్లా కలెక్టర్ దాతృత్వానికి దివ్యాంగుడి కృతజ్ఞతలు

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమంలో సోమవారం ఉంగుటూరు మండలం కొక్కరమూడి గ్రామానికి చెందిన దివ్యాంగుడైన యడవల్లి ఏడుకొండలు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ తమకు ట్రై సైకిల్ లేక చాలా ఇబ్బందులు పడుతున్నానని, దయచేసి ట్రై సైకిల్ ఇప్పించమని అర్జీ అందజేయగా జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ వెంటనే స్పందించి జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారిణి పి.రాకడమణిని ఆదేశించారు.వెంటనే ఆమె ట్రై సైకిల్ ను స్పందన కార్యక్రమానికి తెప్పించి జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణితో యడవల్లి ఏడుకొండలుకు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా యడవల్లి ఏడుకొండలు మాట్లాడుతూ ఎన్నోఏళ్లుగా ట్రై సైకిల్ లేక ప్రయాణించడానికి ఎన్నో వ్యయప్రయాసాలకు గురైనానని, జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమం ద్వారా తమకు ట్రై సైకిల్ తక్షణమే అందించడం నాకు ఎంతో మేలు జరిగిందని,ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు, ప్రభుత్వానికి అతను కృతజ్ఞతలు తెలుపుతూ సంతోషాన్ని వ్యక్తం చేశారు.




సూర్య

ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా

మంగళవారం,6 ఫిబ్రవరి 2024






# జగన్ అర్జునుడు కాదు అక్రమార్జునుడు

- వైసీపీని సాగనంపేందుకు ప్రజలు సిద్ధం
- పోలవరం,చింతలపూడి ఎత్తిపోతల పూర్తిచేసే బాధ్యత నాది
- ఇచ్చేది 10 లాక్కునేది 100
- 9సార్లు విద్యుత్ చార్జీలు పెంచిన ఘనుడు జగన్
- పులివెందుల పంచాయతీ రాష్ట్రాని కేం సంబంధం అవునా - కాదా
- వచ్చేది టిడిపి - జనసేన ప్రభుత్వం
- టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు







**చింతలపూడి,మేజర్‌న్యూస్ :** వైసీపీ పాలనలో ఏ ఒక్కరూ ఆనందంగా లేరని, ఆ పార్టీని సాగనంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఏలూరు జిల్లా చింతలపూడి పట్టణంలో 'రా కదిలి రా' భారీ బహిరంగ సభలో ఆయన సుధీర్ఘంగా ప్రసంగించారు. సోమవారం సాయంత్రం మూడున్నర గంటలకు హెలికాప్టర్లో చంద్రబాబు చేరుకున్నారు.అనంతరం భారీ ర్యాలీతో సభా స్థలానికి చేరుకున్నారు.ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ జగన్‌ను భరించే పరిస్థితిలో రాష్ట్ర ప్రజలు లేరని అన్నారు.వైసీపీ నేతలు రూ.లక్షల కోట్లు దోపిడీ చేశారని రాష్ట్రంలో రూ.12 లక్షల కోట్ల అప్పులు చేశారని జగన్ అన్ని వ్యవస్థలను భ్రష్టు పట్టించినట్లు తెలిపారు. రాష్ట్రంలో మళ్లీ వెలుగులు నింపే శక్తి టీడీపీకి ఉందని జగన్ అర్జునుడు కాదని అక్రమార్జునుడని డబ్బులు ఇవ్వలేదని, దెబ్బల మీద దెబ్బలు ఇచ్చారని అన్నారు. మద్యం దోపిడీతో జగన్ జలగ జనం రక్తం పీల్చేస్తోందని విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజల నడ్డి విరిచారని రూ.64 వేల కోట్లమేర 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారని అన్నారు. వైసీపీ పాలనలో ప్రజల సంపద ఆవిరైందని అప్పులపాలయ్యే పరిస్థితి ఏర్పడిందని చంద్రబాబు అన్నారు.

జగన్ వంటి వ్యక్తిని దేశంలో, రాజకీయాల్లో ఇంత అక్రమార్జునుడిని చూడలేదని కలియుగంలో జగన్ బకాసురుడులా మొత్తం మింగేస్తున్నారని అన్నారు.జగన్ మళ్లీ జైలుకు వెళితే అప్పులు ప్రజలే కట్టాల్సి వస్తుందని,పోలవరం ప్రాజెక్టు పనులు 72 శాతం పూర్తి చేశామని,పట్టిసీమ ప్రాజెక్టు పనులు ఏడాదిలో పూర్తి చేశామని,పట్టిసీమ ద్వారా 120 టీఎంసీలు కృష్ణా డెల్టాకు ఇచ్చినట్లు తెలిపారు. పోలవరం ద్వారా నదులు అనుసంధానించి ప్రతి ఎకరాకు నీళ్లిస్తామని టీడీపీ-జనసేన ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, కేంద్రం సహకారంతో పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తామని,చింతలపూడి ప్రాజెక్టు పూర్తిచేసి ప్రతి ఎకరాకునీళ్లిస్తామని అన్నారు. ఆక్వా, పామాయిల్ రైతులను ఆదుకుంటాం ఆక్వా, పామాయిల్ రైతులకు ప్రోత్సాహకాలు ఇస్తామని అన్నారు.ఒక్క ఛాన్స్ పేరుతో ప్రజలను గోదావరిలో ముంచేశారని ,యువతను పారిశ్రామిక వేత్తలుగా తయారు చేయాలనేది నా ఆకాంక్ష అని ఐదేళ్లలో 20లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ప్రజల హర్షద్వానాల మధ్య అన్నారు. నిరుద్యోగులకు భృతి అందజేసి ఆదుకుంటామని,యువతను ప్రపంచంతో అనుసంధానం చేసే బాధ్యత తీసుకుంటామని రాష్ట్రంలోడ్వాక్రాసంఘాలను ప్రపంచానికి పరిచయం చేశామని అన్నారు. ప్రతి ఇంటికి సురక్షిత మంచినీరు అందిస్తామని, వచ్చే ఎన్నికల్లో జగన్ జలగను బటన్ నొక్కి ఇంటికి పంపాలని, బీసీల కోసం ప్రత్యేకంగా సబ్ ప్లాన్ తీసుకువస్తామని, బీసీల కోసం రక్షణ చట్టం తీసుకువస్తామని, బీసీలను ఆదరించే బాధ్యత టీడీపీది అనిఅన్నారు. ప్రతి నెల ఒకటో తేదీన పింఛన్లు అందించే బాధ్యత తీసుకుంటామని, పులివెందుల పంచాయితీ రాష్ట్ర మంతటికీ వచ్చే పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. వారి గొడవ వారే తేల్చుకోవాలని అన్నారు.తండ్రిని అడ్డుపెట్టుకుని జగన్ రూ.లక్ష కోట్లు దోపిడీ చేశారని అన్నారు. రూ.42 వేల కోట్ల అవినీతి జరిగిందని సీబీఐ, ఈడీ ఛార్జిషీట్లు వేసిందని అవినీతి ఆరోపణలతో జగన్ జైలుకు వెళ్లినట్లు తెలిపారు. బెయిల్ కోసం జగన్ ఢిల్లీ వెళ్లి సోనియా కాళ్లు పట్టుకున్నారని కుటుంబ విషయాలన్నీ జగన్ చెల్లి స్వయంగా చెప్పినట్లుగా తెలిపారు. జగన్ తన తల్లి, చెల్లిని కూడా వదలిపెట్టలేదని నా చివరి రక్తపు బొట్టు వరకు ప్రజల కోసం పనిచేస్తా అని అన్నారు. జగన్ ఊసరవెల్లి రాజకీయాలు చేశారని జగన్ తన కేసులు కోసం రాజకీయాలు చేశారని,పులివెందుల పంచాయితీ రాష్ట్ర పంచాయితీ కాదని, బాబాయిని చంపి నాటకాలు ఆడారని అన్నారు. వివేకాను చంపిన వ్యక్తిని జగన్ సమర్థిస్తున్నాడని, కోడికత్తి శ్రీనివాస్ జైల్లో ఉన్నాడని, బాబాయిని చంపిన వ్యక్తి బయట ఉన్నారని అన్నారు. నా భార్యను వైసీపీ అవమానించిందని,ఈ విషయంలో చాలా బాధ పడినట్లుగా తెలిపారు. చివరికి సొంత చెల్లి షర్మిలను కూడా జగన్ వదలిపెట్టడం లేదనిపేర్కొన్నారు.టీడీపీ హయాంలో ఇసుక ఉచితంగా ఇచ్చామని, ఇప్పుడు ట్రాక్టర్ 5 వేలకు అమ్ముతున్నారని,ఇసుకను కిలోల చొప్పున అమ్మేస్తున్నారని, 40 లక్షల భవన నిర్మాణ కార్మికులు దెబ్బతిన్నారని అన్నారు.

రోడ్లన్నీ గుంతలే గుంతలని, 125 సార్లు బటన్ నొక్కాను అన్న జగన్ రోడ్ల కోసం బటన్ ఎందుకు నొక్కడని ప్రశ్నించారు. అమరావతి రాజధానిని జగన్ నాశనం చేశాడని , సంపద సృష్టించడం ఆయనకు తెలియదని,పరిశ్రమలను తరిమి తరిమి కొట్టారని అన్నారు. తెలుగు జాతి బాగుండాలనేది నా ఆశయం, నా చివరి రక్తం బొట్టు వరకు ప్రజల కోసమే పనిచేస్తానాని అన్నారు. ఈసభలోఏలూరుపార్లమెంటు అధ్యక్షులు గన్ని వీరాంజనేయు లు, మాజీ మంత్రి పీతల సుజాత, మాజీ మంత్రిజవహర్, పత్తిపాటి పుల్లారావు, మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి రామకృష్ణ.మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత, చింతమనేని ప్రభాకర్, బడేటి చంటి,ముద్దర బోయిన వెంకటేశ్వరరావు. సొంగ రోషన్ కుమార్, బొమ్మాజీ అనిల్, ఆకుమర్తి రామారావు, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు, జనసేన ఉమ్మడి నియోజకవర్గం కన్వీనర్ రెడ్డిఅప్పలనాయుడు, గోరుముచ్చు గోపాల యాదవ్, చింతలపూడి నియోజకవర్గ మాజీ కన్వీనర్ జగ్గవరపు ముత్తారెడ్డి, జనసేన పార్టీ మండల అధ్యక్షులు మధుబాబు, మాటూరి వెంకటరామయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నేటి ఛలో ఆసెంబ్లీకి అనుమతి లేదు : జిల్లా ఎస్‌పి



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఈనెల6వ తేదీ మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం సమస్యల పరిష్కారానికి తలపెట్టిన 'ఛలో అసెంబ్లీ' అనే కార్యక్రమానికి ఎటువంటి అనుమతులు లేవు. ఏలూరు జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి వెల్లడి అనే కార్యక్రమాన్ని ప్రకటించిన రాష్ట్రసర్పంచ్‌లసంఘంఈకార్యక్రమాన్ని ఆసరాగా చేసుకుని కొన్ని అసాంఘిక శక్తులు శాంతి భద్రతలకు భంగం కలిగించే అవకాశం ఉన్నందున శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా అనుమతులు లేవని జిల్లా ఎస్పీ తెలిపారు.ఏలూరు జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్న కారణంగా ర్యాలీలకు సమావేశాలకు అనుమతులు లేవని, ఎవరైనా పోలీస్ ఆదేశాలను ధిక్కరించి ఈకార్యక్రమంలో పాల్గొంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఏలూరు జిల్లా ఎస్పీ తెలిపారు.

## పామాయిల్ రైతుల గురించి అసత్యాలు మాట్లాడిన చంద్రబాబు

### వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షులు వాసిరెడ్డి మధు



**టి.నర్సాపురం,మేజర్‌న్యూస్:** చింతలపూడి రాకదలిరా సభలో వ్యవసాయం గురించి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పూర్తి అవాహస్తవాలు మాట్లాడారని వైయస్సార్సీపి ఏలూరు జిల్లా రైతు విభాగం అధ్యక్షులు వాసిరెడ్డి మధు పేర్కొన్నారు. సోమవారం రాత్రి ఆయన విడుదల చేశారు. చంద్రబాబు తాను అధికారంలో ఉండగా పామాయిల్ రైతులకు 18 వేల రూపాయలు ఇచ్చానని, పామాయిల్ రైతులను తానే ఆదుకున్నానని చెప్పడం నిజం కాదన్నారు. నిజానికి తాను అధికారంలో ఉండగా టన్ను పామాయిల్ ధర 7500 రూపాయలు మాత్రమేనని, గత ప్రభుత్వంలో ఆయిల్ రికవరీ రేటు 16.4 నుంచి 19.2 0 చేసింది ఇప్పటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని వివరించారు. గత ప్రభుత్వంలో తెలంగాణకి,మనకు దాదాపు 3వేల రూపాయలు తేడా ఉన్నా సరే ఏమాత్రం కనికరం లేకుండా రైతులు ధర్నాలు చేసినా పట్టించుకోని పరిస్థితి ఆనాడు జరిగిందన్నారు.పక్క రాష్ట్రంలో ఉన్న రైతులతో కూడా సమానంగా ఇవ్వలేని దుస్థితిఏర్పడిందని, వ్యవసాయం దండగ నుంచి పండగ చేసిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉచిత కరెంటు ఇస్తానంటే ఆనాడు చంద్రబాబు నాయుడు కరెంటు తీగల మీద బట్టలు ఆరేసుకోవాలని చెప్పిన మాట వాస్తవం కాదా? అని వాసిరెడ్డి మధు ప్రశ్నించారు.

వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత తెలంగాణకు మనకి మధ్య పామాయిల్ రేటు వ్యత్యాసాన్ని ఇచ్చిన మాట ప్రకారం 95 కోట్ల రూపాయలు అధికారంలోకి వచ్చిన వెంటనే మంజూరు చేశారని వివరించారు. మీరు ఎన్ని అబద్ధాలు చెప్పినా రైతులందరూ కూడా జగన్మోహన్ రెడ్డి వైపే ఉన్నారని, మళ్లీ వైసీపీదే అధికారమని ఆయన వెల్లడించారు.

## రామరాజ్యం చంద్రన్నకే సాధ్యం

### మాజీ ఎమ్మెల్యే శివరామరాజు



**ఉండి,మేజర్‌న్యూస్ :**రామరాజ్యంలోని పాలన చంద్రబాబునాయుడు తోనే సాధ్యమని శివ స్వచ్ఛంద సేవా సంస్థ అధినేత మాజీ ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు అన్నారు.భీమవరంలోని తన కార్యాలయంలో సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో జరుగుతున్న చంద్రబాబు నాయుడు రా కదలిరా బహిరంగ సభకు ప్రజలు స్వచ్ఛందంగా వేలాదిమంది పాల్గొనడం విశేషమని వారన్నారు. అధికార పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనపై ప్రజలు విసిగి చెంది ఉన్నారని చంద్రబాబు నాయుడు పాలన కోరుకుంటున్నారని వారు తెలిపారు.రానున్న 2024 ఎన్నికల్లో జనసేన తెలుగుదేశం పార్టీ కూటమి అధికారం చేపట్టడం ఖాయమని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ సాగిరాజు సాంబశివరాజు, తోట పనిబాబు,పొత్తూరి ఫణి రాజు,మోపిదేవి నాగ శ్రీనివాసరావు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జీలుగుమిల్లి తాసిల్దార్‌గా వెంకటేశ్వరరావు బాధ్యతలు స్వీకరణ



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్:** ఏజెన్సీ మండలాలలో గిరిజన చట్టాలపై పూర్తి అవగాహన ఉన్నదని నూతనంగా తాసిల్దారుగా బాధ్యతలు చేపట్టిన ఆర్.వి.వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం ఆయన జీలుగుమిల్లి తహసీల్దారుగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం నుంచి బదిలీపై వచ్చినట్లు తెలిపారు. గిరిజన ప్రాంతాలలో ఎల్ టి ఆర్, గిరిజన చట్టాలపై అవగాహన ఉన్నదని వాటిని అమలుపరుస్తూ విధులు నిర్వహించనున్నట్లు తెలిపారు. మండల ప్రజలకు ఎటువంటి సమస్యలున్న నేరుగా తనను సంప్రదించాలని అన్నారు.

## వికలాంగ వ్యాపారునికి కొవ్వలి ఫౌండేషన్ ట్రై సైకిల్ అందజేత



**నరసాపురం,మేజర్ న్యూస్ :** పట్టణంలోని పంజా సెంటర్‌కు చెందిన వికలాంగుడు పోతు మూడి రాజు మెయిన్ రోడ్‌లో జొన్న పొత్తులు వ్యాపారం చేసుకుంటాడు. అతను వైకల్యం వల్ల ప్రతి రోజుపక్క వ్యాపారస్తు లు తీసుకొచ్చి మరల సాయం త్రంతీసుకెళ్తా రు. అతను పడుతు న్న బాధనువిని చలించిన కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు సోమవారం మూడు చక్రాల సైకిల్‌ని అందజేశారు. ఈకార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ కుటుంబ సభ్యులు కొవ్వలి ఫౌండేషన్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

### -ఎంపిపి రామిశెట్టి సత్యనారాయణ





**ముదినేపల్లి,మేజర్ న్యూస్ :** మంజూరైన నిధులతో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని ఎంపిపి రామిశెట్టి సత్యనారాయణ అన్నారు. మండలపరిషత్‌కార్యాలయంలోబదిలీపైవెళ్లినఎంపీడీవోపి మల్లేశ్వరిని ఎంపీపీ ఆధ్వర్యంలోజడ్పిటిసిఈడే వెంకటేశ్వరమ్మ,హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య , వైస్ ఎంపీపీలు చొప్పర్ల సునీత , రాచూరి రాధ బదిలీపై వచ్చిన ఎంపీడీవో గంగాధరరావును ప్రజా ప్రతినిధులు , వివిధ శాఖల అధికారులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంకితభావంతోపనిచేసే ఉద్యోగులు ప్రజామన్ననలు పొందుతారన్నారు. స్థానిక ప్రజాప్రతినిధు లు తమ గ్రామాల్లో నిర్వహించే అభివృద్ధిపనులు సకాలంలో ముగించేలాచర్యలు చేపట్టాలన్నా రు. ఎన్నికలకు ముందే రోడ్లు,డ్రైనేజీలు,వివిధ ప్రభుత్వభవనాల నిర్మాణా లు త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. నిధులు నిరుపయోగం కాకుండా సర్పంచులు, స్థానిక అధికారులుచూడాలన్నారు. ఈ సమావేశంలో ఈవో పీఆర్డి దూలం లక్ష్మీనారాయణ , ఏవో రమణబాబు , గ్రామ కార్యదర్శిలు ,ఎంపీటీసీలు,సర్పంచులు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 'స్పందన' అర్జీలు అత్యంత బాధ్యతతో పరిష్కరించాలి

### -అధికారులకు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశం



**భీమవరం,మేజర్‌న్యూస్:** స్థానికకలెక్టరేట్లోస్పందనసమావేశ మందిరంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదుదారులను ఇంచార్జ్ జిల్లా రెవిన్యూ అధికారిబి.శివన్నారాయణరెడ్డి,జిల్లావార్డు,గ్రామ సచివాలయాల అధికారి కెసిహెచ్ అప్పారావు,జిల్లా గృహ నిర్మాణ శాఖ పిడి డా.ఆర్సీ ఆనంద కుమార్,డియస్పి బి.శ్రీనాథ్ లతో కలసి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి సోమవారం అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఫిర్యాదుదారులవిజ్ఞప్తులనుసంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలోక్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారులు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువు లోపుగా తప్పక పరిష్కారం చూపాలన్నారు.అర్జీదారుల నుండి 235 అర్జీలను స్వీకరించడంజరిగింది.అర్జీలలో కొన్నిఇలాఉన్నాయి.ఏమీగడ చిన్నారావు ఆకివీడు మండలం ఆకివీడు గ్రామ నివాసి.ఇంటిస్థలం మంజూరు చెయ్యాలని కోరారు.జడ్డు సాయిబాబా వీరవాసరం మండలం తోలేరు గ్రామ నివాసి.పొలం కొని రెండుఏళ్ళుఅయ్యింది.మ్యూటేషన్ చేయుటకు వీఆర్వో కాలయాపన చేస్తున్నారు.పని పూర్తి చేసి న్యాయం చేయాలని కోరారు. దగ్గు శ్రీనివాస రావు గణపవరం మండలం సరిపల్లి గ్రామం నివాసి. నాకున్న భూమి సర్వే చేయించి హద్దులు నిర్ణయించండి.ఏ కళ్లేపల్లి సీతమ్మ తాడేపల్లిగూడెం మండలం మాధవరం గ్రామ నివాసి. నా కొడుకు,కోడలు బయటకు గెంటివేశారు. వారిపై చర్యలు తీసుకుని నాకు పోషణ, రక్షణ కల్పించాలని కోరారు. వాటాల కౌసల్య భీమవరం మండలం లోసరిగూట్లపాడు శివారు కొత్త పూసలమర్రు గ్రామ నివాసి.నా కొడుకు మోసం చేసి వ్రేలి ముద్రలు వేయించుకుని ఆస్తిని తన పేరును వ్రాయించుకున్నాడు.తిరిగి నా ఆస్తి నాకు ఇప్పించండి అని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి,ఇంచార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా, వార్డు గ్రామ సచివాలయాల అధికారి కెసిహెచ్ అప్పారావు, జిల్లా గృహ నిర్మాణ శాఖ పిడి డా.ఆర్సీ ఆనంద కుమార్, డిఎస్పీ బి శ్రీనాథ్, జిల్లా వివిధ శాఖల అధికారులు,వయోవృద్ధుల సంక్షేమ అప్పిలేటు ట్రిబ్యునల్ మెంబరు మేళ్ళం దుర్గా ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# జనసేన సమన్వయకర్త బివి రావు సారధ్యంలో జన చైతన్య బైక్ ర్యాలీ





**కైకలూరు, మేజర్ న్యూస్ :** జనసేన జనచైతన్య బైక్ ర్యాలీ రంగ రంగ వైభవంగాజనసేన పార్టీ సమన్వయకర్త బీవీ రావు ఆధ్వర్యంలో నియోజకవర్గ నలుమూలల నుండి వందలాది మంది జనసేన మరియు తెలుగుదేశం నాయకులు మరియు కార్యకర్తలతో అద్భుతంగా జన సేన తెలుగుదేశం కూటమి అధికారంలోకి రావాలని, కైకలూరులో జనసేన జెండా రెపరెపలాడలనే నినాదాలతో దాదాపు 100 కిలోమీటర్లు వరకు నియోజక వర్గంలోని అన్ని మండలాల మీదుగా నిర్వహించాలని బివి రావు తెలిపారు.. ముందుగా కైకలూరు మండలం ఆటపాకజనసేనపార్టీ కార్యాలయం నుండి బైక్ ర్యాలీ ప్రారంభించారు. అన్ని గ్రామాల్ని కలుపుకుంటూ పల్లెవాడ,తాడినాడ,కలిదిండి, కోరుకొల్లు,సింగరాయ పలెం, ముదినేపల్లి,లింగాల, మండవల్లి మీదుగా తిరిగి ఆటపాక పార్టీ కార్యాలయం వరకు నిర్వహించారు.ఈ ర్యాలీకి గ్రామ గ్రామాన ప్రజలు బ్రహ్మరథం పడుతూ బివి రావుకి అభివాదాలు చేస్తూ, పూలమాలలతో సత్కరిస్తూ, మంగళహారతులు పడుతూవైసీపీప్రభుత్వాన్ని అంతమొందించాలనే నినాదాలతో ర్యాలీని జయప్రథ చేశారు. ఈ కార్యక్రమంలో కోరుకొల్లు గ్రామ సర్పంచ్ జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బట్టు లీల కనకదుర్గ, ముదినేపల్లి మండల జనసేన పార్టీ గౌరవాధ్యక్షులు పోకల దేవేంద్ర గోపాలకృష్ణ, మండవల్లి వాస్తవ్యులు నియోజకవర్గ సీనియర్ నాయకులు కోటా విప్లవ వరప్రసాద్, యాదవ సంక్షేమ సంఘం వ్యవస్థాపక కార్యవర్గసభ్యులు నాగన బోయిన విజయకుమార్, యాదవ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు బుసనబోయినఅశోక్,మోరు విజయ రామరాజు, తణుకుల రవితేజ, ఆచార్యులు, నాగదేసి గణేష్ బాబు, సతీష్, ప్రభు ,పేటేటి మురళి, షణ్ముక్ మరియు జనసేన, తెలుగుదేశం నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య

పశ్చిమ గోదావరి

మంగళవారం

6 ఫిబ్రవరి 2024



## రహదారి భద్రతపై విద్యార్థులకు అవగాహన



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** వాహనాలు నడిపేటప్పుడు రోడ్డు సైన్లు, ట్రాఫిక్ లైట్లను అనుసరించడంతో పాటు ఒకే లైనును అనుసరించాలని మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ కెవిఎస్.ప్రసాద్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా సోమవారం కోటదిబ్బ ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.అవసరమైనప్పుడు ఇండికేటర్లని ఉపయోగించడం, ఎల్ ,'బేబీ ఆన్ బోర్డ్' వంటి సైన్ల వలన మరింత జాగ్రత్తగా డ్రైవింగ్ చేయడానికి దోహదపడతాయని, అదేవిధంగా జీబ్రా క్రాసింగ్‌ల వద్ద మాత్రమే రోడ్డును దాటాలన్నారు. ప్రాణ రక్షణ కోసం ప్రతిఒక్కరు హెల్మెట్, సీటుబెల్ట్ ఉపయోగించడం ఎంతైనా అవసరమన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనము నడపవద్దని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమములో మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్లు కెవిఎస్.ప్రసాద్, జి.ప్రసాదరావు, కళాశాల ప్రిన్సిపల్, సిబ్బంది పాల్గొన్నారు.



## తాడేపల్లిగూడెం తహసిల్దారుగా బి మురళీకృష్ణ బాధ్యతలు

**తాడేపల్లిగూడెం, మేజర్‌న్యూస్:** తాడేపల్లిగూడెం తహసిల్దారుగా బి మురళీకృష్ణ సోమవారం ఉదయం బాధ్యతలు చేపట్టారు. కృష్ణాజిల్లా కైకలూరులో ఎమ్మార్వోగా పనిచేస్తున్న మురళీకృష్ణ బదిలీపై తాడేపల్లిగూడెం వచ్చారు.

గతంలో విస్సన్నపేట ఇంకా కృష్ణా జిల్లాలో ఆయా మండలాల్లో ఈయన పనిచేశారు. ఎన్నికల బదిలీల నేపథ్యంలో కృష్ణాజిల్లా నుంచి మురళీకృష్ణ తాడేపల్లిగూడెం వచ్చి భాధ్యతలు చేపట్టారు.

# జిల్లా ఎస్పీ ఆదేశాలపై స్పందన కార్యక్రమం

ఏలూరు,మేజర్‌న్యూస్ : ఏలూరు పోలీసు ప్రధాన కార్యాలయములో సోమవారం 5వ తేది జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి ఆదేశాలపై ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ జి.స్వరూపరాణి స్పందన కార్యక్రమం నిర్వహించారు.ఈ స్పందన కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి ఫిర్యాదిదారులు వచ్చి జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్‌కి పిర్యాదులను ఎక్కువగా వరకట్నం వేదింపులు, సరిహద్దుల విషయములో గొడవలు, సివిల్ వివాదలపై పిర్యాదులు ఇచ్చినట్లు,ఏ పెదపాడు మండలం రాజంపేట ఒక వ్యక్తి జిల్లా అదనపు అడ్మిన్ ఎస్పీని స్పందన కార్యక్రమంలో కలిసి తన కుమార్తెకు సుమారు 9 సంవత్సరాల క్రితం వివాహం జరిపించినట్లు పెళ్లి సమయంలో కట్న కానుకలు ఇచ్చినట్లు,తన అల్లుడు అత్త మమాలు తన కుమార్తెను మానసికంగా శారీరకంగా హింసించినట్లు దానివల్ల ఆమె ఆత్మహత్యకు పాల్పడి మరణించినట్లు,మరణ సమయంలో మరణ వాంగ్మూలం కూడా ఇచ్చినట్లు కాని తన అల్లుడు పై కేసులు కట్టకుండా చర్యలు తీసుకోవడం లేదని జిల్లా ఎస్పీకి పిర్యాదు చేశాడు. ఏలూరు శనివారం పేట నుండి ఒక వ్యక్తి జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్‌ని స్పందన కార్యక్రమంలో కలిసి తనకు యూ.కే పి కన్స్ట్రక్షన్ కంపెనీకి ప్రోపరేటర్‌గా పని చేస్తున్నట్లు, ఒక వ్యక్తి ఎన్‌హెచ్‌ఏఐ లు ప్రాజెక్ట్ వర్క్ ఇప్పిస్తానని చెప్పి 4 లక్షల 50వేలు తీసుకున్నట్లు కానీ అతను ఇంతవరకు వర్క్ ఇప్పించకుండా మోసం చేసినట్లుగా రిపోర్ట్.జంగారెడ్డిగూడెం నుండి



ఒక వ్యక్తి జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్‌ని స్పందన కార్యక్రమంలో కలిసి ఫిర్యాది గత ఏడాది డిశంబర్ 20వ తేదీన జయశ్రీ అనే అమ్మాయిని ప్రేమ వివాహం చేసుకున్నట్లు ఇప్పుడు తన భార్య గర్భవతిగా ఉన్న సమయంలో తన అత్తింటి వారు తీసుకుని వెళ్లి తన భార్యను తిరిగి పంపించడం లేదని రిపోర్ట్.

ద్వారకాతిరుమల మండలం పంగిడి గూడెం గ్రామానికి చెందిన ఒక మహిళ జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్‌ని స్పందన కార్యక్రమంలో కలిసి ఫిర్యాది కుమారుడు చనిపోయినట్లు అయితే కోడలు వేరొక పెళ్లి చేసుకునే నిమిత్తం పిల్లలను ఈ వృద్ధ దంపతుల దగ్గర ఉంచినట్లు ఆస్తి కూడా పిల్లలకు పిర్యాదు తధానంతరం



రాసినట్లు కానీ కొన్ని రోజులు తర్వాత ఫిర్యాది కోడలు అన్నదమ్ములు వచ్చి దౌర్జన్యం చేసి పిల్లలను తీసుకుని వెళ్లిపోయినట్లు దానిపై చర్యలు తీసుకోవాలి అని కోరినాడు. జంగారెడ్డి గూడెం నుండి కొంత మంది వ్యక్తులు జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్‌ని స్పందన కార్యక్రమంలో కలిసి పిర్యధిదారులు ఒక వ్యక్తి డబ్బులు అప్పుగా ఇచ్చినట్లు సదరు విషయంపై గ్రామములో ఒక పెద్ద మనిషి వద్ద డబ్బులు ఉంచినట్లు ఇప్పుడు పెద్ద మనిషి పిర్యధిదారులు డబ్బులు చెల్లించకుండా మోసం చేసిన విషయంపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని ఎఎస్‌పి పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## అగిరిపల్లి మండల తహసీల్దార్‌గా మృత్యుంజయరావు



**అగిరిపల్లి, మేజర్‌న్యూస్:** మండల తహసీల్దార్‌గా బండి మృత్యుంజయరావు సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. కోనసీమ జిల్లా రావులపాలెం తహసీల్దార్‌గా పని చేస్తూ ఎన్నికల బదిలీల్లో భాగంగా ఆగిరిపల్లి తహసిల్దార్‌గా వచ్చారు. బాధ్యతలు చేపట్టి ఆయనను డీటీలు, సీనియర్ అసిస్టెంట్, కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతించారు ఇప్పటివరకు ఇక్కడ తాసిల్దారుగా పనిచేసిన ఎం. ఉదయ భాస్కర్ కాకినాడ జిల్లాకు బదిలీ అయ్యారు.

## ఉప్పుటేరులోకి దూకి యువకుడు ఆత్మహత్య



**కైకలూరు, మేజర్‌న్యూస్:** కైకలూరు మండలం సోమేశ్వరం ఉప్పుటేరు వంతెనపై నుండి దూకి ఆత్మహత్య చేసుకున్న యువకుడు..వివరాల్లోకి వెళితే పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడు గ్రామంలో వెలమ పేటకు చెందిన మడిచర్ల సూర్య వరప్రసాద్ కుమారుడు మడిచర్ల సోమశేఖర్ (23) ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి తమ్ముడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు, కైకలూరు రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ తలారి రామకృష్ణ అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృత దేహాన్ని కైకలూరు ప్రభుత్వ హాస్పిటల్‌కి తరలించి, పోస్ట్ మార్టం నిర్వహిస్తామని ఎస్సై రామకృష్ణ తెలిపారు.

## ఆగిరిపల్లి పిఎసిఎస్ అధ్యక్షులుగా పల్లగాని



**అగిరిపల్లి,మేజర్ న్యూస్:** నూజివీడు శాసనసభ్యులు మేకా వెంకట ప్రతాప్ అప్పారావు ఆదేశాలతో మండల కేంద్రమైన ఆగిరిపల్లి పిఎసిఎస్ అధ్యక్షులుగా వైసీపీ మండల కన్వీనర్ పల్లగాని నరసింహారావు సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పల్లగాని మాట్లాడుతూ అర్హత ఉన్న రైతులందరకు బ్యాంకులో తన దృష్టికి వచ్చిన సమస్యలన్నీ పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సోషల్ మీడియా కన్వీనర్ వాకసకేశ్వరావు,బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా మేరుగు ముక్కంటి



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు రైట్ మెయిన్ కెనాల్ యూనిట్ 2 ఏలూరుకు సంబంధించి ల్యాండ్ ఎక్విజిషన్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన మేరుగు ముక్కంటి సోమవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్‌ను కలిసి మర్యాదపూర్వకంగా పూల మొక్కను అందజేశారు.

## పశ్చిమగోదావరి జిల్లా గ్రామ పంచాయతీ అధికారిగా ఆర్.విక్టర్



**భీమవరం,మేజర్‌న్యూస్ :** కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతిని సోమవారం డిపిఓ ఆర్.విక్టర్ కలసి మర్యాద పూర్వకంగా పూల మొక్కను అందజేశారు.వీరు కాకినాడ డిపిఓగా పనిచేస్తూ బదిలీపై పశ్చిమగోదావరి డిపిఓగా విధులలో జాయిన్ అయ్యారు. ఇప్పటివరకు పని చేసిన జివికె మల్లిఖార్జున రావు బదిలీపై డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు డ్వామా ఏపిడిగా బదిలీపై వెళ్లారు.

## జనసేన పార్టీలో చేరికలు



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ :**జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలు బొమ్మిడి నాయకర్ నాయకత్వానికి ఆకర్షితులై మండలంలోని లక్ష్మణేశ్వరం గ్రామం నక్కావారి పేటకి చెందిన ముప్పిరి నాగ మల్లేశ్వరరావు, పల్లికొండ వెంకటేశ్వరరావు, బీర రవి, తానేటి సురేష్ దాదాపుగా 20 మంది నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో సోమవారం పార్టీలో చేరారు. నియోజకవర్గ ఇంచార్జి బొమ్మిడి నాయకర్ వీరిని పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కోటిపల్లి వెంకటేశ్వరరావు, నిప్పులేటి తారకరామారావు, తోట నాని, అందే దొరబాబు, పులపర్తి రాంబాబు, గ్రంధి నాని, తిరుమాని పూర్ణచంద్రరావు, తిరుమాని రత్నం, తిరుమాని చింతారావు, పెమ్మాడి సుధాకర్, తిరుమాని శ్రీను, మైలా నరసింహరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఐదేళ్ల బాలికపై లైంగిక దాడి

**ఎస్ఐ రాజేంద్రప్రసాద్ వెల్లడి**



**పెదవేగి,మేజర్‌న్యూస్ :**అభం శుభం తెలియని ఓ చిన్నారిపై అదే గ్రామానికి చెందిన కామాంధుడు అఘాయిత్యానికి పాల్పడ్డాడు. పెదవేగి ఎస్సై రాజేంద్రప్రసాద్ తెలిపిన వివరాలు ప్రకారం పెదవేగి మండలం కూచింపూడి గ్రామానికి చెందిన ఐదేళ్ల బాలికపై అదే గ్రామానికి చెందిన 20 ఏళ్ల యువకుడు లైంగిక దాడికి పాల్పడ్డాడు. నిందితుడు బాలికను మాయ మాటలు చెప్పి ఆదివారం సాయంత్రం కూచింపూడి సచివాలయం సమీపంలోని కోనేరు దగ్గరికి తీసుకెళ్లి బాలిక దుస్తులు తొలగించాడు. అక్కడకు సమీపంలో వాలీబాల్ ఆడుతున్న యువకులు అతని చేష్టలు చూసి గట్టిగా కేకలు వేయడంతో నిందితుడు పరారయ్యాడు. దీనిపై బాలిక తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు పై పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. దీనిపై పెదవేగి సీఐ శ్రీనివాస్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామంలో దర్యాప్తు చేపట్టడం జరిగిందని ఎస్ఐ రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రస్తుతం నిందితుడు పరారీలో ఉన్నాడని త్వరలోనే అతని అరెస్టు చేసి కోర్టు ముందు హాజరు పరచడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# 9న జాతీయ నులిపురుగుల నిర్మూలన మాత్రల పంపిణీ



**- ఎన్‌డిడి గోడ పత్రిక విడుదల చేసిన జిల్లా కలెక్టర్**

**ఏలూరు,మేజర్‌న్యూస్:**ఆల్బేండజోల్ మాత్రలు తీసుకోవడం ద్వారా పిల్లల్లో రక్తహీనత, పోషకాహారలోపం లేకుండా చూడొచ్చని జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సరం సందర్భంగా ఫిబ్రవరి 9వ తేదీ మాత్రల పంపిణీకి అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని గోదావరి సమావేశ మందిరంలో స్పందన కార్యక్రమానికి ముందు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ఎన్‌డిడి కార్యక్రమ పోస్టర్లను జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి,జిల్లా అధికారులతో కలిసివిడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ 1-19ఏళ్ల వయస్సు వారందరూ తప్పనిసరిగా ఆల్బేండజోల్ మాత్రలు తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఫిబ్రవరి 9వ తేదీనఏకారణంచేతనైనా మాత్రలు తీసుకోకుండా మిగిలిన వారికి. ఫిబ్రవరి 16వ తేదీనమాత్రలువేయిస్తారని ఆదేశించారు.జిల్లాలో మొత్తం 4 లక్షల 533 మందికి ఈ మాత్రలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ డి.పుష్పమణి, జెడ్పి సిఇఓ కె.ఎస్.ఎస్.సుబ్బారావు,డిఇఓ శ్యామ్‌సుందర్,డిఆర్డిఏపిడి డా.ఆర్.విజయరాజు,ఆర్డిఓఎన్ఎస్ కెఖాజావలి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ భానుశ్రీ, హెల్త్ జిల్లా కో-ఆర్దినేటర్‌డి.పాల్‌సతీష్‌కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## ద్వారకాతిరుమల తాసిల్దార్‌గా జి.రవికాంత్



**ద్వారకాతిరుమల, మేజర్‌న్యూస్:** ద్వారకాతిరుమల మండలం తాసిల్దారుగా జి.రవికాంత్ సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీలలో భాగంగా ద్వారకాతిరుమల తాసిల్దార్‌గా వచ్చినట్లు ఆయన తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ మండలంలో ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెడతానని ఆయన తెలిపారు.

# మహిళల అభివృద్ధే సిఎం జగన్ లక్ష్యం







**పాలకోడేరు మేజర్ న్యూస్ :**అభివృధి సంక్షేమం రెండు కళ్ళుగా మంచి పరిపాలన అందిస్తున్న ప్రభుత్వం వైఎస్సార్ సిపి ప్రభుత్వం అని శాసనమండలి సభ్యులు కవురు శ్రీనివాస అన్నారు.సోమవారంనాడు మండల కేంద్రమైన పాలకోడేరు గ్రామంలో వెంకటరాజు ఆఫీస్ వద్ద ఎంపీపీ భూపతిరాజు సత్యన్నారాయణ రాజు (చంటిరాజు) ఆధ్వర్యంలో వైఎస్సార్ ఆసరా సంబరాలు నాలుగవ విడత కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉండి నియోజకవర్గ వైఎస్సార్ సిపి ఇంఛార్జి డీసీసీబీ చైర్మన్ పివిఎల్ నరసింహరాజు , కవురు శ్రీనివాస్ పాల్గొని వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను అక్క చెల్లెమ్మలలకు వివరించారు.జగనన్న పాలనలో పేదవారి కష్టాలను తెలుసుకొని వారికి అండగా నిలిచిన వ్యక్తి సి ఎం జగన్మోహన్ రెడ్డి అని అన్నారు మహిళల ఆర్థిక అభివృద్ధికి ఎంతో సహాయం చేస్తున్న జగన్మోహన్ రెడ్డి గారిని గుర్తుంచుకోవాలని మహిళలలను కోరారు.కుల.మత,ప్రాంత , వర్గ, పార్టీ అనే తారతమ్యం లేకుండా అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్న వైఎస్ జగన్మహన్‌రెడ్డి ప్రభుత్వం అని తెలిపారు.గత టీడీపీ ప్రభుత్వానికి వైసీపీ ప్రభుత్వానికి మధ్య వ్యత్యాసం అక్క చెల్లెమ్మలు గమనించాలి అని కోరారు .జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఒక్క రూపాయి లంచానికి తావు లేకుండా నేరుగా అక్క చెల్లెమ్మల బ్యాంక్ ఖాతాలోకి డబ్బులు వేస్తున్న ప్రభుత్వం వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం అన్నారు.రాబోయే ఎన్నికల్లో అక్క చెల్లెమ్మలు అందరూ మంచి మనసుతో ఆలోచించి మళ్ళీ జగన్ సిఎం అయ్యేవరకు అండగా నిలవాలి అని మహిళలను కోరారు.ఎస్సీ,ఎస్టీ మైనార్టీలకు జగన్ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుంది అని అన్నారు.మీ కుటుంబాలలో మంచి జరిగింది అని భావిస్తేనే నన్ను ఆశీర్వదించండి అని చెప్పిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మహన్ రెడ్డి అని అటువంటి వ్యక్తిని మళ్ళీ సిఎం చేసుకోవాలనే బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు.అనంతరం పాలకోడేరు మండలం నాలుగవ విడత వైఎస్సార్ ఆసరా కింద 12946 మంది గ్రూప్ సభ్యులకు 132467284 రూపాయల చెక్ ను అక్క చెల్లెమ్మలకు కవురు శ్రీనివాస్ పివిఎల్ నరసింహరాజు చేతుల మీదుగా అందజేసి జగన్ చిత్రపటానికి అక్క చెల్లెమ్మలందరూ పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో సాహిత్య అకాడమీ చైర్ పర్సన్, ఉండి నియోజకవర్గ పరిశీలకురాలు పిళ్ళం గోళ్ళ శ్రీలక్ష్మి , గూడూరి ఉమా బాల, ఉండి వైసీపీ మహిళా అధ్యక్షురాలు కటిక శ్రీదేవి , వెలుగు ఏపిఎం భారతి , పాలకోడేరు క్లస్టర్ సీసీ మాధవి, మోగల్లు క్లస్టర్ సీసీ శారద , వైఎస్సార్ నాయకులు కొత్తపల్లి కాశీ విశ్వనాధ రాజు , దెందుకూరి వెంకటరాజు , పాలకోడేరు సర్పంచ్ ఇంజేటి మరియమ్మ విస్సాకోడరు సర్పంచ్ బొల్లా శ్రీనివాస్, మండల జెడ్పీటీసీ ఎంపీటీసీలు డ్వాక్రా మహిళలా సంఘాల అక్క చెల్లెమ్మలు పాల్గొన్నారు

## నరసాపురం నుండీ మచిలీపట్నం - హైదరాబాద్ ఆర్టీసీ బస్సు



**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** నరసాపురం మచిలీపట్నం బైపాస్ మీదుగా హైదరాబాద్ వెళ్ళు ఆర్టీసీ బస్సులు సోమవారం జండా ఊపి ప్రారంభించారు. నరసాపురం బస్ స్టేషన్ వద్ద, డిఎం భీమవరం వారి ఆధ్వర్యంలో విజయవాడ ఆర్‌టిసి ??జోనల్ చైర్మన్ పిన్నింటి మహేష్ బస్సు సర్వీసు ని ప్రారంభించారు. బస్సు మచిలీపట్నం వైపు అనగా మొగల్తూరు, కాళీపట్నం, బంటుమిల్లి, పెడన, మచిలీపట్నం బైపాస్, పామర్రు, ఉయ్యూరు, కంకిపాడు మీదుగా విజయవాడ, బిహెచ్ఈయల్ వెళుతుంది.ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు ప్రయాణికులు పాల్గొన్నారు.

## బిజెపి ఎన్నికల సన్నాహక సమావేశం



**నరసాపురం,మేజర్‌న్యూస్ : నియోజక వర్గ భారతీయ జనతా పార్టీ ఎన్నికల సన్నాహక సమావేశం** సోమవారం స్థానిక తెలగా కళ్యాణం మండపంలో జరిగినది. ఈ సమావేశానికి నర్సాపురం అసెంబ్లీ నియోజకవర్గం కన్వీనర్ పులపర్తి వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిదులుగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గోదావరి క్లస్టర్ కో ఇంచార్జి కోడూరి లక్ష్మీనారాయణ, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు సత్యనారాయణ,నర్సాపురం పార్లమెంటరీ సంయోజక్ పేరి చర్ల సుభాష్ రాజు హాజర య్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి అనుసరించవలసిన విధి, విధానాలను వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గునిశెట్టి శీనువాసు, రాష్ట్రకౌన్సిల్ సోమేశ్వరరావు నరసాపురంటౌన్ అధ్యక్షులు మనకోటి వెంకటేశ్వరరావు,రూరల్ మండంల అధ్యక్షులు: నడిపూడి పెద్దిరాజు(పండు),మొగల్తూరు మండల అధ్యక్షులు కౌరు శ్రీనివాసరావు,తిరుమాని స్వామి ఎంపీటీసీ సీనియర్ డాక్టర్ .విలపుకుర్తి సూర్య ప్రకాష్ కొప్పర్తి నరేంద్ర మేకల సతీష్ తదితరులు హాజరయ్యారు.

## నిస్వార్థంగా పదహారేళ్లగా తపన ఫౌండేషన్ ద్వారా విస్తృతంగా సేవలు





**తపన చౌదరిని గెలిపించాలని జబర్దస్త్ టీం విజ్ఞప్తి**

**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్:** నిస్వార్థంగా తపన ఫౌండేషన్ ద్వారా విస్తృత సేవలు అందిస్తున్న తపన చౌదరిని ఏలూరు పార్లమెంట్ సభ్యునిగా ఎన్నుకుంటే అభివృద్ధి చేసి చూపెడతారని జబర్దస్త్ కళాకారుడు అదిరే అభి అన్నారు. జీలుగుమిల్లి మండలంలోని పలు గ్రామాలలో జబర్దస్త్ కళాకారులు, సినీ గాయకులు బిజెపి తరఫున ప్రచారం నిర్వహించి సందడి చేశారు. సోమవారం జీలుగుమిల్లి మండలంలోని దర్భ గూడెం, జీలుగుమిల్లి, ములగలంపల్లి గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధితో దేశం అని రంగాల్లో ముందంజలో ఉందని, తపన ఫౌండేషన్ ద్వారా గారపాటి సీతారామాంజనేయ చౌదరి జిల్లా వ్యాప్తంగా మహిళల కోసం కుట్టు శిక్షణ కేంద్రాలు, తాగునీటి ఎద్దడి ప్రాంతాల్లో ఉచిత వాటర్ ట్యాంకర్లు, ఆర్థికంగా వెనకబడ్డ పిల్లల చదువుకు స్కాలర్షిప్లు వంటివి అందిస్తూ సేవా కార్యక్రమాలు వేస్తున్న గారపాటి చౌదరి బిజెపి ఎంపీగా గెలుపొందితే ఏలూరు అభివృద్ధిలో ముందంజలో ఉంటుందని సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్ అన్నారు. మొదటగా దర్భ గూడెం గ్రామంలో ఆర్ సి ఎం స్కూల్ గ్రౌండ్ లో జబర్దస్త్ కళాకారులు అదిరే అభి, అప్పారావు, బాబీ, వినోదిని, ఇమ్మాన్యుయేల్ హాస్య భరిత ప్రదర్శనలు చేయగా సినీ గాయకులు లాస్య ప్రియ, అరుణ్ కౌండిన్య లు సినీ పాటలను పడి ఆలపించారు. బిజెపి పథకాలు గురించి, తపన చౌదరి సేవలపై కొన్ని ప్రశ్నలు వేసి సమాధానం చెప్పిన వారికి బహుమతులను అందించారు. పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరై వీక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు చౌటపల్లి విక్రమ్ కిషోర్ ఎస్టి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొడియం శ్రీనివాసరావు, పోలవరం నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కొండేపాటి ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షురాలు వంకా కాంచనమాల, జిలుగుమిల్లి మండల అధ్యక్షులు కొండపల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
పశ్చిమ గోదావరి
మంగళవారం
6 ఫిబ్రవరి 2024


## త్రిసభ్య కమిటీ చైర్మన్‌గా నంద్యాల సుబ్బరాజు



**భీమడోలు,మేజర్‌న్యూస్ :** గుండుగొలను విశాల సహకార పరపతి సంఘం పాలకమండలి త్రిసభ్య కమిటీ చైర్మన్ గా నంద్యాల సుబ్బరాజు తిరిగి మరొక మారు నియమితులయ్యారు. సోమవారం చైర్మన్ గా బాధ్యతలను స్వీకరించారు. ఇంతవరకు వీరి స్థానంలో ప్రత్యేక అధికారి గా పనిచేసిన ఎం .నరసింహరాజు బాధ్యతలను ఆయనకు అప్పగించారు. దాదాపు సంవత్సర కాలం పూర్వం త్రి సభ్య కమిటీ చైర్మన్ గా నంద్యాల సుబ్బరాజు బాధ్యతలను స్వీకరించారు. ఈ నేపథ్యంలో కోర్టు వివాదాలు కారణంగా ఆయన అప్పట్లో బాధ్యతలను ప్రత్యేక అధికారికి అప్పగించారు. తిరిగి తాజాగా కోర్టు ఆదేశాలతో మరొకమారు చైర్మన్ గా సుబ్బరాజు బాధ్యతలను స్వీకరించారు. వీరితో పాటు చైర్ పర్సన్లుగా ముద్రాపు నాగేంద్రబాబు, భలే విష్ణు నారాయణ కూడా బాధ్యతలను స్వీకరించారు. కార్యాలయ సిబ్బంది, ఇతర ప్రముఖుల బాధ్యతలు స్వీకరించిన త్రిసభ్య కమిటీ సభ్యులను అభినందించారు.

## రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడకారులకు అభినందనలు



జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్ :స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలలో వాలీబాల్ ఆటలో మండలం నుండి జిల్లా స్థాయికి ఎంపికై జిల్లా స్థాయిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుని రాష్ట్ర స్థాయికి ఎంపికైన సందర్భంగా టీమ్ సభ్యులను,వారి విజయానికి కారణమైన పిఈటి,పీడీ లను సోమవారం మండల పరిషత్ అబివృద్ధి అధికారి కే.వి.ప్రసాద్ అభినందించి,ఘనంగా సన్మానించారు. రానున్న కాలంలో మరింత బాగా ఆడి రాష్ట్ర స్థాయిలో మండలానికి మరింత గుర్తింపు తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ పి. డి. పెన్మత్స నరసింహరాజు కార్యాలయ పరిపాలనాధికారి చుక్కా గోపాలకృష్ణ ,సీనియర్ అసిస్టెంట్ హావీల గ్లోరీ,జూనియర్ అసిస్టెంట్ హుస్సైన్,టైపిస్ట్ సుధారాణి పాల్గొన్నారు.

# బొలిశెట్టికి అభినందనల వెల్లువ







### జనసేను టిడిపి ఉమ్మడి అభ్యర్థి అనే సమాచారం పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం

**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** తాడేపల్లిగూడెం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ జనసేన ఉమ్మడి అభ్యర్థిగా బొలిశెట్టి శ్రీనివాస్ పేరు ఖరారు చేశారు అనే నేపథ్యంలో పార్టీ శ్రేణులు నూతన ఉత్సాహం పెరిగింది. గత రాత్రి పల్లెపూరులో ఉండగా పార్టీ కార్యాలయం నుండి తనకు సానుకూల సంకేతాలు వచ్చాయని మీడియా మాధ్యమాలలో కూడా రావడంతో పెద్ద ఎత్తున జనసైనికులు వీర మహిళలు తెలుగుదేశం పార్టీ నాయకులు పార్టీ కార్యాలయానికి క్యూ కట్టారు. వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున పార్టీ కార్యాలయానికి వచ్చి బొలిశెట్టి శ్రీనివాస్‌కు పుష్పగుచ్చాలతో అభినందనలతో ముంచెత్తారు. ఈ సందర్భంలో ప్రధాన సమస్యలపై రానున్న కాలంలో తప్పనిసరిగా స్పందిస్తానని గ్రామాల్లో ఉన్న డ్రైనేజీ వ్యవస్థ గాని పట్టణంలో మురుగునీరు తాగునీరు వ్యవస్థ పై ప్రత్యేక దృష్టి పెడతానని తనపై నమ్మకం ఉంచిన ఇరువురి నేతలు పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు, అభినందనలు తెలియజేశారు. గడిచిన ఐదు సంవత్సరాలుగా జనసేన పార్టీ కార్యకర్తలతోనూ నాయకులతోనూ వారి సమస్యలతోనూ కలిసి ప్రయాణం చేశాను పదవిలో లేకపోయినా కూడా అన్ని విధాలుగా తన వంతుగా తాను సాయం చేస్తూ వచ్చానని రానున్న కాలంలో ఇదే రీతిగా అందరికీ అందుబాటులో ఉంటానని శ్రీనివాస్ తెలియజేశారు. నియోజకవర్గంలో వివిధ సంఘాల వారు కుల సంఘాలు వ్యాపార సంఘాలతో సైతం పెద్ద ఎత్తున కలిసి శ్రీనివాస్ కు అభినందనలు తెలియజేశారు.

## భీమడోలు ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన స్వర్ణలత



**భీమడోలు,మేజర్‌న్యూస్ :** మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా టి.స్వర్ణలత సోమవారం బాధ్యతలను స్వీకరించారు. ఇంతవరకు ఇంచార్జ్ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పనిచేసిన అన్నపూర్ణ బాధ్యతలను ఆమెకు అప్పగించారు. ఎన్నికల నేపథ్యంలో భీమడోలు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పనిచేసిన చాగంటి పద్మావతి దేవి కృష్ణాజిల్లా ముసునూరుకు బదిలీ అయ్యారు. వీరి స్థానంలో కృష్ణాజిల్లా పామర్రు మండల పరిషత్ అభివృద్ధికి అధికారిగా పనిచేస్తున్న టి.స్వర్ణలత భీమడోలు బదిలీ అయ్యారు.. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన స్వర్ణలతను కార్యాలయ అధికారులు ,సిబ్బంది తోపాటు పలువురు ప్రజాప్రతినిధులు అభినందించారు.

## మౌలిక సదుపాయాల పనులను వేగవంతంగా పూర్తి చేయడానికి చర్యలు



**భీమవరం,మేజర్‌న్యూస్ :**తాడేపల్లిగూడెం నిట్ యూనివర్సిటీ మౌలిక సదుపాయాల పనులను వేగవంతంగా పూర్తి చేయడానికి చర్యలు చేపట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. వెలగపూడి సచివాలయం నుండి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.జవహర్ రెడ్డి రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టం-2014లోని షెడ్యూల్-13 కింద ఏర్పాటుచేసిన విద్యాసంస్థలు, మౌలిక సదుపాయాలు,ప్రాజెక్టులుపై అన్ని జిల్లాల కలెక్టర్లతో సోమవారం సమీక్షించారు.స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి,సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాడేపల్లి గూడెం నిట్ యూనివర్సిటీ పనులపై జిల్లా కలెక్టర్‌ను ఆరాతీ శారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ తాడేపల్లిగూడెం నిట్ కళాశాల సంభందించి అప్రోచ్ రహదారులు పనులు టెక్నికల్ సమస్యలు పూర్తిచేసుకుని టెండర్లు దశలో ఉందని ఈ నెలఖరిలోపు పనులు ప్రారంభానికి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.అలాగే మేజర్ డ్రైనేజ్‌కు సంబంధించి 3.85 కోట్లు రూపాయలు అంచనాలను రూపొందించగా 2.50 కోట్లు రూపాయలు మున్సిపాలిటీ జనరల్ ఫండ్స్ నుండి కేటాయించడం జరుగుతుందని, మిగిలిన 1.35 కోట్లు ఎన్ఐటి ఖర్చు చేస్తుందని, త్వరలోనే టెండర్లు పిలవనున్నామని తెలిపారు. వాటర్ ప్లాంట్ పనులు జరుగుచున్నాయని ఏప్రిల్ 30వ తేదీన ప్రారంభోత్సవానికి సిద్ధం చేసేలా సంబంధిత అధికారుల ఆదేశించినట్లు జిల్లా కలెక్టర్ ప్రధాన కార్యదర్శికి వివరించారు.ఈ సమావేశంలో తాడేపల్లిగూడెం ఆర్డీవో కె.చెన్నయ్య, మున్సిపల్ కమిషనర్ ఏ.శామ్యూల్, తదితరులు పాల్గొన్నారు.

## పెంటపాడు తహశీల్దారుగా సురేష్ బాబు



**పెంటపాడు, మేజర్ న్యూస్** పెంటపాడు మండలము తహశీల్దా రుగా ఎన్.సురేష్ బాబు సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. గత ములో కృష్ణా జిల్లా తిరువూరు మండల తహశీల్దార్‌గా పనిచేస్తు ఎన్నికల బదిలీలలో భాగంగా పశ్చిమ గోదావరిజిల్లా పెంటపాడు మండలము తహశీల్దారు గా పదవీ బాధ్యతలు స్వీక రించారు. కార్యాలయ సిబ్బంది సురేష్ బాబుకు పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు.

## టి.నరసాపురం తహసిల్దార్‌గా టి శుభాష్



**టి.నరసాపురం,మేజర్‌న్యూస్:**టి.నర సాపురం తహసిల్దార్‌గా టి.శుభాష్ సోమ వారం బాధ్యతలు చేపట్టారు. ఈయన తూర్పు గోదావరి జిల్లా పెదపూడి మండలంలో పని చేస్తూ బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇప్పటి వరకు ఇక్కడ తహసిల్దార్‌గా పనిచేసిన జె.వి సుబ్బారావు బదిలీపై కృష్ణా జిల్లా ఉంగుటూరు బదిలీ పై వెళ్లారు.

## ఘనంగా మాగంటి బాబు జన్మదిన వేడుకలు





**కలిదిండి,మేజర్‌న్యూస్ :** ఏలూరు పార్లమెంటు మాజీ సభ్యులు మాగంటి వెంకటేశ్వరరావు(బాబు) జన్మదిన వేడుకలు టిడిపి పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. సోమవారం మండలంలోని కాళ్ల పాలెం అడ్డ రోడ్డు వద్ద మాగంటి వెంకటేశ్వరరావు(బాబు) జన్మదిన వేడుకలను మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోకల జోగిరాజు ఆధ్వర్యంలో కేకు కటింగ్ చేసి మాగంటి బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జోగిరాజు మాట్లాడుతూ మాగంటి.వెంకటేశ్వరరావు (బాబు) నిండు నూరేళ్ల జీవించాలని భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి కైకలూరు నియోజవర్గాన్ని మరింత అభివృద్ధి చేయాలని కోరారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చింతలపూడిలో నిర్వహిస్తున్న రా కదిలి రా సభకు 100 కార్లలో ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ వల్లభనేని శ్రీనివాస్ చౌదరి,తెలుగుదేశం పార్టీ కలిదిండి మండల ప్రధాన కార్యదర్శి మేడిశెట్టి. సీతారామాంజనేయులు, వెంకటాపురం సర్పంచ్ గూడవల్లి. శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు ముద్దం. భోగేశ్వర రావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కురెళ్ళ. ఏడుకొండలు, దున్న. బోగేశ్వరరావు, ఇమ్మానేని. చంద్రశేఖర్ ,కొల్లాటి నాగరాజు చాబత్తిన రాజు, టిడిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యవసాయం గురించి





**చింతలపూడి,మేజర్‌న్యూస్ :**చింతలపూడిరా కదలిరా సభలో వ్యవసాయం గురించి పూర్తి అవాస్తవాలు మాట్లాడిన మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు తాను అధికారంలో ఉండంగా పామాయిల్ రైతులకు 18వేల రూపాయలు వరకు ఇచ్చానని పామాయిల్ రైతులను తానే ఆదుకున్నానని చెప్పడం జరిగింది. నిజానికి తను అధికారంలో ఉండంగా టన్ను పామాయిల్ ధర 7500 రూపాయలు మాత్రమే గత ప్రభుత్వంలో ఆయిల్ రికవరీ రేటు 16.4 నుంచి 19.20 చేసింది ఇప్పటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గత ప్రభుత్వంలో తెలంగాణకి మనకు దాదాపు 3000 రూపాయలు తేడా ఉన్న సరే ఏమాత్రం కనికరం లేకుండా రైతులు ధర్నాలు చేసిన పట్టించుకోని పరిస్థితి పక్క రాష్ట్రంలో ఉన్న రైతులతో కూడా సమానంగా ఇవ్వలేని దుస్థితి వ్యవసాయం దండగ నుంచి పండగ చేసిన రాజశేఖర్ రెడ్డి ఉచిత కరెంటు ఇస్తానన్న రోజు ఈ చంద్రబాబు నాయుడు గారు కరెంటు తీగల మీద బట్టలు ఆరేసుకోవాలని చెప్పిన మాట వాస్తవం కాదా జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన వెంటనే తెలంగాణకు మనకి మధ్య పామాయిల్ రేటు వ్యత్యాసాన్ని ఇచ్చిన మాట ప్రకారం 95 కోట్ల రూపాయలు అధికారంలోకి వచ్చిన వెంటనే కొట్టిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కాబట్టి ఎన్ని అబద్ధాలు చెప్పినా రైతులందరూ జగన్మోహన్ రెడ్డి వైపే ఉన్నారని తెలియజేస్తున్న ఏలూరు జిల్లా వైఎస్ఆర్సిపి రైతు విభాగం అధ్యక్షుడు వాసిరెడ్డి మధు.

## 15 నాటికి ఖరీఫ్ ధాన్యము కొనుగోలు కేంద్రాలు నిలుపుదల

**- 41 వేల 442 మంది రైతుల నుంచి రూ. 710.05 విలువైన 3.25 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :**ఏలూరు జిల్లాలో ఖరీఫ్ పంట కాలము 2023-24 నకు సంబంధించి,ధాన్యం సేకరణ ప్రక్రియకు జిల్లాలో 261 రైతు భరోసా కేంద్రాలను (ఆర్‌బికె) ధాన్యం కొనుగోల కేంద్రాలు (పిపిసి)గా గుర్తించి 133 కొనుగోలు సహాయక కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోళ్లునకు ప్రభుత్వం 3లక్షల 36వేల మెట్రిక్ టన్నులు లక్ష్యంగా నిర్ణయించగా ఇంతవరకు 3లక్షల 25వేల 43 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి తెలిపారు.జిల్లాలో ఇంతవరకు 254 ధాన్యం కొనుగోలు కేంద్రాలలో 41వేల 442 మంది రైతుల నుంచి 710.05 కోట్ల రూపాయల విలువైన 3లక్షల 25వేల 43 మెట్రిక్ టన్నుల ధాన్యమును కనీస మద్దతు ధరకు సేకరించడమైనదన్నారు.ప్రస్తుతం 657.85కోట్ల రూపాయలు రైతుల వ్యక్తిగత ఖాతాకు జమ జేయడం జరిగింది.మరో 52.20 కోట్ల రూపాయలు బ్యాంక్ వద్ద జమ చేసే ప్రక్రియలో ఉందన్నారు. ఏలూరు జిల్లాలో 2023-24 ఖరీఫ్ సీజన్ దాన్యం కొనుగోలునకు నిర్ధారించబడిన లక్ష్యంలో 97 శాతం ధాన్యము రైతుల నుండి సేకరించడం జరిగినదని, అట్లు సేకరించిన ధాన్యమును జిల్లాలోని ఆన్లైన్ నందు మ్యాప్ చేయబడిన వివిధ రైస్ మిల్లులకు రవాణా చేయడం జరిగింది.ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యమునుగా దాదాపు చేరుకొన్నందున 2023-2 ఖరీఫ్ పంట కాలమునకు సంబంధిచిన ధాన్యము కొనుగోలు కేంద్రాలను ఈ నెల 15వ తేదీకి నిలుపుదల చేస్తున్నట్లు,రైతులు ఈ విషయం గమనించవలసిందిగా జాయింట్ కలెక్టర్ తెలిపారు.

# వృత్తి నైపుణ్యాలపై అవగాహన సదస్సు



**నర్సాపురం,మేజర్‌న్యూస్ :**స్థానిక వై.న్ కళాశాల పి.జి సెమినార్ హాల్‌లో సోమవారం వృత్తి పరమైన నైపుణ్యాలు పెంచుకోవటం ఎలా అనే అంశం పై " ట్రాన్సిషన్ ఫ్రం క్యాంపస్ టు కార్పొరేట్ " అనే అంశముపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమం ఎం.బి.ఏ, ఎం.సి.ఏ విభాగాలు సంయుక్తంగా నిర్వహించాయి . ఈ అంశం పై గోవా స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో మాజీ డీన్ , ప్రొఫెసర్ . బి. రమేష్ ప్రసంగిచారు. అయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు భయాన్ని విడనాడి సమస్యలను ధైర్యంతో ఎదుర్కొంటు ముందుకు సాగాలి అన్నారు.దేశంలో ట్రేండింగ్‌గా ఉన్న యునికార్న్ సంస్కృతి (స్టార్ట్ అప్స్)లో 52 శాతం కంపెనీలు నాన్ ఐఐటీ వారివే అని గుర్తుచేశారు. అలాగే ప్రొఫెషనల్ విద్యార్థులు కెరీర్‌లో స్థిరపడాలి అంటే క్రిటికల్ థింకింగ్ అండ్ లాటరల్ థింకింగ్, సోషల్ ఇంటలి జెన్స్ , ఎమోషనల్ ఇంటలిజెన్స్,పాజిటివ్ థింకింగ్ అండ్ క్రియేటివిటీ, సాఫ్ట్ స్కిల్స్ పెంపొందించుకోవాలి అని సూచించారు . జొమాటో వారు సంక్షోభంలో కూడా అవకాశాలు సృష్టించుకున్నారు అని గుర్తుచే శారు. అలీబాబా కంపెనీ వ్యవస్థాపకుడు జాక్ మా గురించి, అలాగే ఇన్ఫోసిస్ నారాయణమూర్తి జీవితంలో విలువలతో కంపెనీని ఎలా ముందుకు తీసుకువెళ్లాలో నేర్చుకోవచు అని చెప్పారు.ఈ కార్యక్ర మానికి పిజి కోర్సెస్ డైరెక్టర్ ఇంచార్జి, డా. అర్. పార్ధసారధి, ఎంసి ఏడిపార్ట్మెంట్ ఇంచార్జి హెడ్‌సిహెచ్ .లక్ష్మి ,హెచ్.అర్డీ. సెంటర్ డైరెక్టర్ చినిమిల్లి శ్రీనివాస్ ,డీన్ ఆఫ్ అకాడమిక్ అఫైర్స్ డా.గంధం శ్రీరా మకృష్ణ, డా.అందే వెంకటరమణ, జి.రంగబాబు, కే.స్రవంతి,ఇంటి ప్రభాకర్ రావు,డాఎం.మాణిక్యరావు,కోరళ్ళకల్పనా, కోటిపల్లిగీత,గ్రంధి రూపాంజని తదితరులు పాల్గొన్నారు .

# మహిళా సాధికారతకు సీఎం జగన్ కృషి





**పాలకొల్లు, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో మహిళా సాధికారత, స్వావలంబన లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పథకాలు అమలుచేస్తున్నారని , నాలుగో విడత 33 కోట్ల రూపాయలు ఇచ్చిందని, 28 కోట్ల రూపాయలు 0 వడ్డీ డ్వాక్రా మహిళలు ఇవ్వడం జరిగిందన్నారు, అగ్రవర్ణ పేదలకు 982 మందికి 15 వేలు చొప్పున వైసీపీ ప్రభుత్వం అందించిందని, 2019లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు తొమ్మిది అయితే 33 పథకాల అమలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని పాలకొల్లు వైసిపి ఇన్చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు గోపి అన్నారు. పాలకొల్లు పట్టణం వైసీపీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఆసరా సంబరాల్లో ఆయన మాట్లాడారు.అనంతరం గోపి వైసిపి ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నర్సాపురం పార్లమెంటుకు, పాలకొల్లు అసెంబ్లీకి బీసీ అభ్యర్థులకు టిక్కెట్ ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేశారు, ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు డ్వాక్రా మహిళలకు వైఎస్సార్ ఆసరా కింద సాయం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్నారన్నారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకొనేలా వైసిపి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. పేద ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టి, వారు గర్వంగా తలెత్తుకొనేలా చేయడానికే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని ,రానున్న ఎన్నికల్లో జగన్మోహన రెడ్డికి మహిళలంతా అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైసిపి అధ్యక్షులు చందక సత్తిబాబు, పెదపాటి పెద్దిరాజు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఎడ్ల తాతాజీ, వైసిపి మహిళా నాయకురాలు మద్ద చంద్రకళ, పెచ్చెట్టి కృష్ణాజి, జోగి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# భీమడోలు తహసిల్దార్‌గా జీ.వరాహాలయ్య





**భీమడోలు, మేజర్ న్యూస్:** భీమడోలు తహసిల్దార్‌గా జి వరాహలయ్య సోమవారం బాధ్యతలను స్వీకరించారు.. వీరు తూర్పుగోదావరి జిల్లా కాకినాడ ఆర్డీవో కార్యాలయంలో పరిపాలన అధికారిగా పనిచేస్తూ ఎన్నికల నేపథ్యంలో భీమడోలు వచ్చారు. ఇంతవరకు వీరి స్థానంలో పనిచేసిన ఎం. ఇందిరాగాంధీ ఏలూరు ఆర్డీవో కార్యాలయం అధికారిగా బదిలీ అయ్యారు. బాధ్యతలు స్వీకరించిన వరాహలయ్య మాట్లాడుతూ, ఎన్నికల నేపథ్యంలో బదిలీపై భీమడోలు వచ్చిన తాను ఎన్నికల విధులతో పాటు, కార్యాలయ ఇతర బాధ్యతలను నిర్వహిస్తామన్నారు. ప్రజలకు ,సిబ్బందికి అందుబాటులో ఉంటానన్నారు. 2014వ సంవత్సరంలో నిర్వహించిన ఎన్నికల సందర్భంగా ఒక పర్యాయం పశ్చిమగోదావరి జిల్లాలో పనిచేశానని, ఆరు సంవత్సరాల పాటు కృష్ణాజిల్లాలో పని చేశానని ,మిగిలిన అంతా సర్వీసు అంతా తూర్పుగోదావరి జిల్లాలో పనిచేశానని తెలిపారు. కార్యాలయ అధికారులు ,గ్రామ రెవెన్యూ అధికారులు , గ్రామ రెవెన్యూ సహాయకులు , గ్రామ సచివాలయాల సిబ్బంది నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వరాహాలయ్యకు స్వాగతం పలికారు. బదిలీయైన ఎం .ఇందిరాగాంధీకి సాదరంగా వీడ్కోలు పలికారు.

## చింతలపూడి బహిరంగ సభకు భారీగా తరలి వెళ్లిన టిడిపి శ్రేణులు



**టి.నరసాపురం,మేజర్‌న్యూస్ :** చంద్ర బాబు నిర్వహించే రా కదలి రా బహిరంగ సభకు చింతలపూడికి టిడిపి శ్రేణులు సోమవారం భారీగా తరలి వెళ్ళారు.మండలం నలుమూలల నుండి వివిధ వాహనాల్లో కార్యకర్తలు టి.నరసాపురం తరలి వచ్చారు. తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శీలం వెంకటేశ్వరరావు జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోందని అన్నారు. జగన్మోహనరెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తితో ఉన్నారని తెలిపారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగాలన్నా, రాష్ట్రం సర్వతోముఖాభి చెందాలన్నా చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి అన్నారు. ఈ కార్యక్రమంలో తోట లక్ష్మినారాయణ,వాసిరెడ్డి మోహన్ రావు,జోనుబోయిన సోంబాబు, గండబోయిన శ్రీను, సందేపూడి సాయి, సిరిముళ్ళ గోపి, కొల్లిరమేష్,అద్దంకి జగ్గారావు, మోదుగు రామారావు, వేములయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాలకొల్లు తహసిల్దార్‌గా పి.మధుసూదన్ రావు



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** పాలకొల్లు తాసిల్దార్‌గా కృష్ణాజిల్లా పెదన మండలం నుండి పి .మధుసూదన్ రావు సోమవారం బాధ్యతలను స్వీకరించారు, పాలకొల్లులో పనిచేసిన పెద్దిరాజును తూర్పుగోదావరి జిల్లా సఖినేటిపల్లి బదిలీపై వెళ్లారు

## కుక్కునూరుకు తహసిల్దార్‌గా దాసరి అచ్యుత కుమారి



**కుక్కునూరు.మేజర్‌న్యూస్:**ఎన్నికల బదిలీలో భాగంగా కుక్కునూరు మం డలానికి దాసరి అచ్యుత కుమారి నూతన తాసిల్దారిగా బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలు విధుల్లో భాగంగా కుక్కునూరుకు రావడం జరిగిందని గతంలో రాజమండ్రిలో సివిల్ సప్లైలో మరియు ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో డిప్యూటీ తాసిల్దార్‌గా విధులు నిర్వహించానని అన్నారు. గతంలో కుక్కునూరులో పనిచేసిన ప్రమా ద్వార కోనసీమ జిల్లా అయినపల్లి మండలానికి బదిలీపై వెళ్లారు.

## ప్రతిభ కనపరుచుతున్న విద్యార్థులకు బహుమతులు



**భీమడోలు,మేజర్‌న్యూస్ :** స్వచ్ఛంద సంస్థ మానవత పదవ తరగతి విద్యార్థుల కోసం నూరు శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా ప్రత్యేకంగా నిర్వహిస్తున్న కెరియర్ గైడెన్స్ తరగతులను సద్వినియోగపరుచుకోవాలని, సంస్థ జిల్లా డైరెక్టర్ తుమ్మల వెంకట ఉమామహేశ్వరరావు కోరారు. ఆయన ఆధ్వర్యంలో మండలంలోని మల్కీ మహమ్మద్ పురం, కురెళ్ళగూడెం హైస్కూల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ తరగతులను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పదవతరగతి విద్యార్థిదశలో కీలకమని, ఉజ్వలమైన భవిష్యత్తు ప్రణాళిక తయారీకి మార్గదర్శకంగా నిలుస్తుందని, తెలిపారు. అనంతరం సదరు పాఠశాలలలో తెలుగు మాధ్యమంతో విద్యాపరంగా ప్రతిభ కనపరుచుతున్న ఇద్దరు వంతున విద్యార్థులకు సంస్థ తరపున ప్రథమ బహుమతిగా వెయ్యి రూపాయలు, ద్వితీయ బహుమతిగా 500 రూపాయల నగదు అందజేశారు .దీనితో పాటు విద్యార్థులకు పదవ తరగతి స్టడీ మెటీరియల్ ,మానవత సంస్థ జారీచేసే సర్టిఫికెట్, మెమెంటోలను అందజేశారు. కార్యక్రమంలో మానవత భీమడోలు శాఖ చైర్మన్ గుళ్ళ నూకరాజు, మాజీ అధ్యక్షులు పచ్చా వెంకటేశ్వరరావు, సదరు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.